



## బాబుతో భేటీ అయిన సోమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మంగళవారం విజయవాడ ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం సిఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడితో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఆయనతో భేటీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సోమిరెడ్డిని చంద్రబాబు నాయుడు అభినందించారు.

## శాసనసభా పక్ష సమావేశంలో నారాయణ



నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం అమరా వతిలోని ఏ కన్వెన్షన్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన మంగళవారం ఎన్డీఏ శాసన సభా సమావేశం జరిగింది. ఈ సమా వేశాన్ని టిడిపి అధినేత, కాబోయే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను నారాయణ కలిసారు.

## గుండెకి కాలువాలు ద్వారా శస్త్ర చికిత్స




**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం** : నగరంలోని అపోలో ఆసుపత్రిలో 70 ఏళ్ల వ్యక్తికి గుండె వాల్వు ద్వారా శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడామని ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలి పారు. మంగళవారం ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సీని యర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు నాగేశ్వర రావు ఆయాసం, దగ్గు ఛాతి నొప్పితో బాధపడుతూ ఇక్కడకు రావడం జరిగిం దన్నారు. తాము పరీక్షలు చేయగా అప్పటికే ఆక్సిజన్ శాతం 80కి పడిపోయింది అన్నారు. హార్ట్ రేట్ 130 కొట్టుకుంటుందన్నారు. కిడ్నీ ఫంక్షన్ 23గా ఉందన్నారు. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో తాము ఇంకా పరీక్షలు చేయగా గుండెలో ఉండే కవాటం ఐదు సెంటీమీటర్లు ఉండాల్సి ఉండగా కేవలం 0.7 సెంటీ మీటర్ ఉండి గుండె బలహీన పడిందన్నారు. ఈ స్థితిలో తాము నాగేశ్వర రావుకు అధునాతన పరిస్థితిలో అరుదైన సరికొ త్త విధానంలో ఆపరేషన్ చేశామన్నారు. రోగి గుండెకు ఫేస్ మేకర్ ద్వారా నాలుగు సెకండ్లు ఆపి కాలు ను ంచి వాళ్లను నాలుగు సెకండ్లలో గుండెల్లో అమర్చామన్నారు. హైడ్రా అనే వాల్వును అక్కడ అమర్చగానే అ ది వెడల్ పై గుండె కవాటం యదా స్థితికి చేరుకుందన్నారు. ఇలాంటి అరుదైన ఆపరేషన్లు గత పదివేల నుంచి బెంగళూరు చెన్నై లాంటి మహానగరాల్లో మాత్రమే చేస్తున్నారని తెలిపారు. నెల్లూరులో మూడేళ్ల క్రితం కావాల్సిన వ్యక్తికి మాత్రమే ఇలాంటి ఆపరేషన్ చేశామని ఇప్పుడు రెండో ఆపరేషన్ చేయడం జరిగిం దనా న్నరు. నెల్లూరులో ఇలాంటి ఆపరేషన్లు అపోలో మాత్రమే చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పద్దతిలో రోగి కి కుట్లు ఉండవన్నారు. రక్తం పలుచబడే మాత్రలు వేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ తరహా ఆపరే షన్లు ఎంతో ఖరీదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ ఐసియూ హెడ్ డాక్టర్ శ్రీనివాస్ కాధ్యాత్రాశిక్ సర్జనులు షర్మిలి విజ్ఞచరణ్, మధు, నాగభూషణం, యూనిట్ హెడ్ బాలరాజులు పాల్గొన్నారు.

## పొగాకు ముక్క, బిట్స్ వేలం కేంద్రంలోనే అమ్మకం

**మర్రిపాడు, జూన్11, ప్రభాతవార్త :** పొగాకు ముక్క, బిట్స్ డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలోనే అమ్మకాలు జరుగతాయని వేలం కేంద్ర నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి పొగాకు ముక్క, బిట్స్ వేలం జరుగుతుందని పొగాకు బోర్డు ఇచ్చిన బేల్ పట్టాలతో బేళ్ళు కట్టాలని, తూకం 150కేజీలకు మించరాదని, 2024 సంవత్సరానికి పొగాకు సూర కోటా 500ల కేజీలుగా నిర్ణయించారని, రెగ్యులర్ అమ్మకపు కోటాలో కలవదని, ఇది పూర్తి అదనపు కోటా గా పరిగణించాలని, రైతు ల వద్దనున్న పొగాకు ముక్కను ఒక బ్యారన్‌కి 3 బేళ్ళు వద్దంతున అమ్మవచ్చని, నెమ్ము, కండిషన్ విజయం లో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలని, పొగాకు సూర అమ్మదలచిన రైతులు వద్దనున్న పొగా కుము క్క, బేళ్ళ వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రాజశేఖర్ తెలిపారు.

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి పల్లకీసేవ



బుచ్చి జూన్ 11 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జు నస్వామి, కామాక్షి తాయి వడియతి ఉత్సవాలలో భాగంగా పల్లకీసేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. 4 వ రోజు వడయతి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా పర్యవేక్షించారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి







**నెల్లూరుఅర్బన్, జూన్11, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రత్యేకంగా వీక్షించేందుకు జిల్లాలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్‌మర్మత్ తెలిపారు. మంగళవారం ఉదయం నెల్లూరు కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం ప్రమాణస్వీకార ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్‌మర్మత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ఉదయం 11:27 గంటల కు గన్నవరం సమీపంలోని కేసరిపల్లి ఐటీ పార్కు సబా ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలందరూ ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లావ్యాప్తంగా 12 ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

**సీఎం ప్రమాణ స్వీకారాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసిన ప్రదేశాలు ఇవే......** నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో గల తిక్కన ప్రాంగణం, కోటమిట్ట షాదీమంజి ల్, స్టోన్ హౌస్ పేటలోని బివిఎస్ హైస్కూల్, గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కు, నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కస్తూర్బా కళాక్షేత్రం, మాగుంట లేఅవుట్‌లోని అనిల్‌గార్డెన్స్‌లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ కళ్యాణ మండపం, కావలిలో బృందావనం కళ్యాణ మండపం, ఆత్మకూరులో రవితేజ కళ్యాణమండపం, బుచ్చిరెడ్డి పాలెంలో ఎంఎం ఫంక్షన్ హాల్, వెంకటాచలం సమీపంలోని స్రీడ్స్ కళ్యాణమండపాల్లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటు చేశారు.

**గన్నవరానికి 32బస్సులు......** ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలను గన్నవరం తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా 32బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గానికి రెండు ఆర్టీసీ బస్సులు నిర్ధేశించిన ప్రాంతాల నఉండి గన్నవరం చేరుకుంటాయి. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గం నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వికాస్, కోవూరు జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, కావలి, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు బాపిరెడ్డి, సర్వేపల్లికి డిఆర్ఓ లవన్న బస్సులకు సంబంధించిన ఇన్చార్జులుగా వ్యవహరించనున్నారు. మంగళవారం రాత్రి 10గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటాయి. అక్కడ ఫ్రెషఅ ప్, అల్పహారం అనంతరం గన్నవరం సమీపంలోని ప్రమాణ స్వీకార సభా ప్రాంగణానికి చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. బస్సుల్లో వెళ్లిన వారిని తిరిగి ఆయా ప్రాంతాలకు చేర్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

**విద్యుత్ దీపాలంకరణలో ప్రభుత్వ కార్యాల యాలు.....** ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నెల్లూరు కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు విద్యుత్ కాంతులతో శోభాయమానంగా మారాయి. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, నుడా విసి బాపిరెడ్డి, డిఆర్డిఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, జడ్పీ సీఈవో కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఈఏపి సెట్‌లో నారాయణ విద్యార్దుల ప్రభంజనం



నెల్లూరు, జూన్11 ప్రభాతవార్త-విద్య నేడు విడుదలైన ఏపీ ఈఏపి సెట్ -2024 ఫలితాల్లో నగరంలోని స్దానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్దులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. రాష్ట్రస్థాయిలో 3,6,9,13,15,17 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్ధానిక ఐఐటి అకాడమిలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్దులు షేక్.సూరజ్ 15వ ర్యాంకు, ఎ.శ్రీనికేష్253 వ ర్యాంకు, టి.భువనేశ్వరి358వ ర్యాంకు, బి.శ్రీకాంత్ 460వ ర్యాంకు, పూర్ణసాయి నితీష్ 499వ ర్యాంకు, వి.సంతోష్ రెడ్డి778 వర్యాంకు, ఒ.చక్రేష్ 947వ రా ్యంకులు సాధించటం జరిగిందన్నారు. అలాగే 100 లోపు 1 ర్యాంకు, 500 వందలలోపు 5 ర్యాంకులు, వేయి లోపు 150 ర్యాంకుల సాధించటం గర్వకారణమన్నారు. అలాగే ఐదు వేలలోపు 1017 ర్యాంకులు సాధించట జరిగిందన్నారు. తమ విద్యారు ్దలు అగ్రికల్చరల్ విభాగంలో నెల్లూరు నుండి 17 వర్యాంకు సాదించటం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అలాగే మెడికల్ అకాడమి విద్యార్ధులు కె.వెంకటసాత్విక్ 17వ ర్యాంకు, కె.సౌరబ్‌రెడ్డి22వ ర్యాంకు, బి.ఫనిశ్రీ శశాంక్ 70వర్యాంకు, ఎ.చెంచు ఈశ్వర్ ప్రసాద్ 77వ ర్యాంక్‌లు సాధించటం జరిగిందని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాలు సాధించేందుకు కృషిచేసిన విద్యార్ధులకు , విద్యార్ధుల తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానాకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్స్, కోర్‌డీన్స్, ప్రిన్సిపాల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహ్మోత్సవాల గోడ పత్రికని ఆవిష్కరించిన విపిఆర్ దంపతులు



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవవార్త – వైద్యం** : కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూ రుపేట మండలం గంగపట్నం పంచాయి తీలో ని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ చాముం డేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల గోడప ్రత్రికను నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూ రు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంప తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం వవిజయవాడలోని వేమిరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలోని వేమిరెడ్డి దంపతుల ఇంటికి చేరుకున్న ఇందుకూరుపేట మండలం యువనాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి నాయకుడు రావెళ్ళ వీరేంద్ర నాయుడితో పాటు ఇతర నాయకులు బ్రహ్మోత్సవాల గోడ పత్రిక, కరపత్రాన్ని వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. గ్రామ దేవత శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి 24 వరకు జరగనున్నాయి. 21వ తేదిన కల్యాణోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి, పిఎల్ రావు, చెంచు కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
















## భారత దేశంలో జనసేన పార్టీకి ప్రత్యేక గుర్తింపు



**సంగం జూన్ 11 ప్రభాతవార్త :** ఏపార్టీకి రాని విధంగా 21 స్దానాలలో జనసేన పార్టీ అభ్యర్దులను ఎమ్మెల్యేగా నిలబడితే వారు గెలిచారు. అలాగే 2 ఎంపి స్దానాలలో జనసేన అభ్యర్దులను నిలబడితే వారు గెలిచారని భారతదేశంలో ఇంత వరకు ఏ పార్టీకి ఇటువంటి ఫలితాలు రాలేదని ఆత్మకూరు నియోజకర్గం జనసేన నాయకులు నలిశెట్టి శ్రీదర్ ప్రశంసించారు. ఈకార్యక్రమానికి టిడిపి నాయకులు పగడాల రఘరామయ్య,మెట్టు విజయకృష్ణారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో జనసేన నాయకులు పూసాల శ్రీదర్,మావిళ్ల రామూర్తి, జగన్నాధం ఏడుకొండలు,నాగిశెట్టి హజరత్‌బాబు, పూసాల శ్రీనివాసులు నేతృత్వంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడుతు జనసేన నాయకులు, జనసేన సైనికులు క్రమశిక్షణ అంకితభావం కలిగిన వారని ఆయన ప్రశంసించారు.నిత్యం ప్రజలకోసం ,రాష్ట్రాభివృద్ది కోసం కృషి చేస్తారని అన్నారు. నెల్లూరు జిల్లాలో పదికిపది కూటమి స్దానాలు విజయం సాధించడంలో జనసైనికుల పూర్తి కృషి వుందని అన్నారు. రాబోవు రోజులలో మరింత రెట్టించన ఉత్సాహంతో ప్రజల సమస్యకోసం పోరాటం చేస్తామని అన్నారు.ప్రజలందరికి ఈ సందర్బంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు,ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి అద్యక్షులు బాను కిరణ్, జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## కోవూరుపల్లిలో పోలేరమ్మకు పొంగళ్లు



**బిట్రగుంట, జూన్ 11 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో వేంచేసి వున్న గ్రామదేవత అయిన పోలేరమ్మకు మంగళవారం గ్రామస్తులు జాతర నిర్వహించి మొక్కుబడుల రూపంలో పొంగళ్లు నిర్వహించారు. ఈ సందర్బంగా పోలేరమ్మ గుడిని పూల అలంకరణతో పాటు విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించారు. కోవూరుపల్లి, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ మొక్కుబడుల కార్యక్రమంలో బంధుమిత్ర సమేతంగా పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన అళహరి సుధాకర్



**కావలి రూరల్, జూన్ 11 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్సాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఎన్డీఎ కూటమి ఏర్పాటులో, ఓటు చీలనివ్వనని అపరచాణిక్యుడుగా అనేక వ్యూహాలు రచించి వైసిపి పాలన నుండి విముక్తి కల్పించడంతో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా రికార్డు స్థాయి మెజార్టీ సాధించారన్నారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలందరూ నూరు శాతం విజయం సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురించి, ఎన్నికల వివరాలను ఆయన తెలుసుకున్నారని చెప్పారు. ప్రమాణస్వీకారం అనంతరం కలిసి కావలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని పవన్‌కళ్యాణ్ తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## శాసనసభా పక్ష సమావేశంలో వేమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం :** అమరావతిలోని ఏ కన్వెక్షన్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన మంగళవారం ఏన్డీఏ శాసన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసన సభ పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను సోమిరెడ్డి కలిసారు.

## కేంద్ర మంత్రులను కలిసిన వంశీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రమానస్వీకారం జరిగిన విషయం విధితమే. తరుణంలో ఆయనతో పాటు ఢిల్లీలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డిని, బండి సంజయ్‌ని, శ్రీనివాస్ వర్మని బుధవారం ఢిల్లీలో నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆయనతో పాటు జిల్లాకు చెందిన కోవూరు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి పూల బొక్కేలు అందజేసి సన్మానించారు. ఆయనతో పాటు ఇన్చార్జి గాజుల వెంకయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, లెక్కల రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శాసనసభా పక్ష సమావేశంలో ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం :** కోవూరు ఎమ్మెల్యే శాసన సభ పక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసన సభ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోవూరు నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు.

## నేడు ఉలవపాడులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**ఉలవపాడు, జూన్ 11, ప్రభాతవార్త :** ఉలవపాడులోని వెలుగు కార్యాలయంలో నేడు అనగా బుధవారం ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఫిర్యాదులు అందజేయాలని సూచించారు.

## శాసనసభా పక్ష సమావేశంలో విపిఆర్



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం :** అమరావతిలోని ఏ కన్వెక్షన్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన మంగళవారం ఏన్డీఏ శాసన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసన సభ పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## శాసనసభా పక్ష సమావేశంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త – వైద్యం :** అమరావతిలోని ఏ కన్వెక్షన్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన మంగళవారం ఏన్డీఏ శాసన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని టిడిపి అధినేత, కాబోయే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసన సభ పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కలిసారు.

## కిడ్నాప్‌కేసు నమోదు



**జలదంకి, జూన్11, ప్రభాతవార్త :** జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో మామిడితోట యజమాని సదాశివరావును కిడ్నాప్‌చేసిన ఘటనకుసంబందించి కేసునమోదుచేసనట్లు ఎస్ఐ ఆదిలక్ష్మి తెలియజేశారు. అవనిగడ్డకు చెందిన స్వర్ణలత, నరసింహారావు,మరి కొంతమంది ఈకేసులోనిందితులని ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో కలకలం రేపిన ఈకిడ్నాప్ శనివారం చోటుచేసుకుంది.ఏలూరుకు చెందినబాదితుడు గత కొన్నే ళ్ళగ గ్రామ చెరువు పడమట శివార్లలో భూమి కొనుగోలుచేసి పండ్లతోట పెంపకం చేపట్టివు న్నాడు.అయితే వారి నడుమ ఆర్దిక లావాదేవీల నడుస్తు న్నాయి. ఈక్రమంలో ముద్దాయి దౌర్జన్యంగ మామిడి క్రాపు కోయడ ం,సదాశివరావును బలవంతంగ కిడ్నాప్‌చేయడం వంటివి జరిగాయని ఆరోపణ .ఫిర్యా దు అందుకున్న ఎస్ఐ హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి వాహనాలను స్టేషన్‌కు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్టు ఆమె తెలిపారు.

## బ్రహ్మదేవం స్థానిక నాయకుడికి సన్మానం



**ముత్తుకూరు, జూన్11, ప్రభాతవార్త :** మండలంలోని బ్రహ్మదేవి పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్‌శర్మను స్థానిక టిడిపి నాయకులు మంగళవారం ఆయన నివాసం వద్ద ఘనంగా సత్కరించారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బ్రహ్మదేవంలో మెజార్టీ రావడానికి స్థానిక నాయకు లతో ఈయన కూడా కీలక పాత్ర వహించారని టిడిపి నాయకులు అన్నారు.20సంవత్సరాలు సర్వేపల్లి నియోజకవర్గానికి తన జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కొత్తపల్లి రమేష్‌శర్మ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,ఇంకా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి చంద్రమోహన్‌రెడ్డి తీసుకుని వెళ్తారన్నారు.అందరూ కలిసికట్టుగా ఉండి బ్రహ్మదేవి పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అత్తిపాటి సురేష్,దాసరి శ్రీనివాసులు,దాసరి శివప్రసాద్,బొప్పేపల్లి వెంకయ్యనాయుడు,భద్రి,కల్కి మధుసూధన్‌రెడ్డి,నెల్లూరు పాపయ్య,బెల్లంకొండ పెంచలయ్య,మన్నేపల్లి మణి,మంగల సీనయ్య,తంబి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూప్ కుమార్ యాదవ్ కలిసిన ఆవుల వాసు



**విడవలూరు, జూన్ 11, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో అత్యంత మెజార్టీతో గెలుపొందిన వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా టిడిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా విడవలూరు మండలం నాయకులు ఆవులు వాసు ఆధ్వర్యంలో టిడిపి నాయకు లు రూప్‌కుమార్ యాదవ్ ను కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పరిణామాలలో ఎన్నడూ లేని విధంగా మెజీర్టా రావడం అద్భుతం అని తెలియజేశారు.అయితే కోవూరు నియోజకవర్గంలో ఓ మహిళ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవడం గెలవడం ఎంతో హర్షనీయమని తెలిపారు.అనంతరం రూప్ కుమార్ యాదవ్ కు ఘన సన్మానం చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీహరి కోట గోపి,పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఎం ఫంక్షన్ హాల్‌లో సిఎం ప్రమాణస్వీకారం



**బుచ్చి జూన్ 11 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం 11 గంటల సమయంలో ప్రమాణస్వీకారం చేయనున్న నేపద్య ంలో ఎంఎం ఫంక్షన్ హాల్‌లో అధికారు లు, ప్రజలు అందరు తిలకించేందుకు పెద్ద స్క్రీన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు కమీషనర్ ఇ.వి రమణబాబు తెలిపారు. సుమారు 6 వందల మంది తిలకిం చేందుకు ఏర్పా ట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంట ల నుండి ప్రజలందరు తిలకించేందుకు అన్ని ఏంర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే కమీషనర్ కార్యాలయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## అంధకారంలో గ్రామాలు

**ఉలవపాడు, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రజల జీవన విధానాల్లో విద్యుత్ ఒక భాగమై అదిలేనిదే జీవించలేని పరిస్థితి ఉంటుంది. ఒక పూట ఆహారం లేకపోయినా గడిచిపోతుందేమో గాని విద్యుత్ లేకుండా ఒక్క క్షణం కూడా మనిషి మనుగడ సాగించలేని పరిస్థితులు ఉన్నాయి. వర్షం పడిందంటే అనేక గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తుంది. వర్షం పడి రైతుల ఆశలు చిగురించే సమయంలో అదే వర్షం మూలంగా విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో గ్రామాలు అంధకారమయ్యాయి. విద్యుత్ సిబ్బంది ముందస్తుగా లైన్లలోని లోపాలను సరిచేసుకొని విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చేయటంలో పూర్తిగా విఫలమయ్యారు. దానితో పలు గ్రామాలు అంధకారంలో రాత్రులు మగ్గిపోతున్నాయి. అసలే దోమలు బెడదతో అల్లాడుతున్న ప్రజలకు విద్యుత్ అంతరాయం గోరు చుట్టుపై రోకలి పోటులా ఉందని పలువురు ఆవేదన చెందుతున్నారు. 12 గ్రామ పంచాయతీలు ఉలవపాడు, కరేడు, భీమవరం, అలగాయపాలెం, చాకిచెర్ల, రామాయపట్నం గ్రామాల్లోని సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా జరుగుతుంది. ప్రధానంగా వర్షం పడగానే విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తగిన చర్యలు తీసుకోవడంలో విద్యుత్ సిబ్బంది అలసత్వంతోనే జరుగుతుందని, పవర్ అధికారులు ముంపు చూపుతో లైన్లలోని లోపాలను సవరించి, అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మరసిపోవడంతో చినుకు పడగానే పవర్ పోవడం జరుగుతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. పవర్ అధికారుల్లో పవర్ తగ్గిపోవడంతో విద్యుత్ అంతరాయలు ఏర్పడుతున్నాయని, దానితో ప్రజలకు అనేక ఇబ్బందులతో బాటు రాత్రుళ్ల నిద్రలేమితో దోమలు బెడదతో కొత్త రోగాలు దరిచేరుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ముందస్తుగా లైన్లలోపాలు సరిచేసి, వర్షాలు పడిన విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకొని ప్రజలకు సక్రమంగా విద్యుత్ అందించాలని పలువురు కోరుతున్నారు.

## జయలక్ష్మీ మైన్‌పై రెవెన్యూ, మైనింగ్ అధికారులు దాడులు



**సైదాపురం, జూన్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామంలో మైనింగ్ లీజు రద్దు అయిన జయలక్ష్మీ మైన్‌పై రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ మూడు ఇటాచి యంత్రాలను పట్టుకుని సీజ్ చేశారు. కాలం చెల్లి మైనింగ్ లీజు రద్దైన ఈ జయలక్ష్మీ మైన్‌లో కొంతకాలంగా వైసీపీ పార్టీకి చెందిన నాయకులు అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఖనిజాన్ని వెలికి తీస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి టిప్పర్లలో ఖనిజాన్ని బయట ప్రాంతానికి తరలిస్తూ ఉండగా కొంత మంది గ్రామస్తులు అడ్డుకోవడంతో వారిని తప్పించుకుంటూ రోడ్డుపై పడుకుని ఉన్న ఆవు దూడలను తొక్కించుకుంటూ వారికి చిక్కకుండా లారీలతో పరారయ్యారు. దీంతో ఓ దూడ అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో మంగళవారం ఉదయం తహశీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్ మైనింగ్ శాఖ, పోలీసులు బృందంగా ఏర్పడి లీజు గడువు ముగిసిన జయలక్ష్మీ మైన్‌పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జయలక్ష్మీ మైన్‌లో అక్రమ మైనింగ్ ఖనిజం తవ్వకాలు నిర్వహిస్తూ యంత్రాల సహాయంతో ఖనిజాన్ని వెలికి తీస్తున్నారని స్థానికుల సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ మైనింగ్ ప్రాంతంలో ఉన్న చెరువు సమీపంలో దాచి ఉంచిన మూడు ఇటాచిలను పట్టుకుని స్వాధీనం చేసుకుని సీజ్ చేసి పోలీసులకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో అక్రమంగా ఎవరైనా మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ మైనింగ్‌లపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ముఖ్యంగా వీఆర్వోలు అక్రమ తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి తవ్వకాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెట్టాలని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై విజయ్‌కుమార్, మైనింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిలో టమోటా రూ.80లు



**ఉలవపాడు, జూన్ 11, ప్రభాతవార్త :** ఉలవపాడులో మంగళవారం కిలో టమోటా రూ.80 పలికాయి. కందుకూరు, సింగరాయకొండ కూరగాయల మార్కెట్‌కు కలికిరి, మదనపల్లె, కోల్‌కత్తా నుండి ఈ టమోటాలు దిగుమతి అవుతుంటాయి. గత వారం కిలో రూ.50నుంచి రూ.60వరకు ఉండగా మంగళవారం ఉన్నట్టుండి కిలో రూ.70 నుంచి రూ.80లు వరకు విక్రయించారు. దిగుబడులు తగ్గడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. పెరిగిన టమోటాల ధరలను చూసి ప్రజలు విస్తుపోతున్నారు.

## ఎంపీ మాగుంట ప్రకాశంజిల్లా ముద్దుబిడ్డ



**వలేటివారిపాలెం జూన్ 11, ప్రభాతవార్త :** ఒంగోలు పార్లమెంటు సభ్యులు పెద్దలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా ముద్దుబిడ్డ అని పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా ఆయనకు ఒంగోలు పార్లమెంటు బాసటగా నిలుస్తుందన్నారు. నూతనంగా పార్లమెంటు సభ్యులుగా ఎంపికైన నేపద్యంలో మంగళవారం తెలుగు యువత రా ష్ట్రపధానకార్యదర్శి బెజవా డ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజ యదుందుబి మ్రోగించిన మాగుంటకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## భరత్‌చంద్రకు ఆల్ ఇండియాలో 86 వ ర్యాంకు

### సన్మానాలు,అభినందనలు విద్యాభివృద్ధికి దోహదం



**వలేటివారిపాలెం జూన్ 11, ప్రభాతవార్త :** విద్యార్థులకు అందించే అభినందనలు,సన్మానాలు,ప్రశంసలు విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని బీటీఏ రాష్ట్ర నేతలు కె.మోహనరావు, సంగా మహేంద్రలు అన్నారు. అలాగే మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్‌డ్ పోటీ పరీక్షల్లో షెడ్యూల్డ్‌కాస్ట్ విభాగంలో ఉపాధ్యాయలు దార్ల నరసింహం-సుధారాణిల కుమారుడు భరత్‌చంద్ర ఆల్ ఇండియాలో 86వ ర్యాంకు సాధించారు.ఈ సందర్భంగా కందుకూరు పట్టణంలోని బీటీఏ డివిజన్ కార్యాలయంలో ఆయనకు మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమములో కె.మోహనరావు,సంగా మహేంద్రలు మాట్లాడుతూ ప్రతిభ గలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తే మరింత ముందుకు పోతారని, ఈ కార్యక్రమాలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయన్నారు. బీటీఏ కందుకూరు ఎం.రమణయ్య, పర్రె వెంకటరావు, చొప్పర కొండలరావు,గడ్డం శివరామయ్య, ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, శేషారావు,కరేటి వెంకటేశ్వర్లు, మధుసూదనరావు,వలేటి మాలకొండయ్య, షర్మిల,ఇందిర, ప్రియదర్శినిరాధ తదితరులు భరత్‌చంద్ర ఉజ్వల భవిష్యత్‌ను ఆకాంక్షించారు.

## పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపండి

నెల్లూరు టౌన్, జూన్ 11, ప్రభాతవార్త ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మంచి ఫలితాలు సాధించే దిశగా ఏటీడబ్ల్యూఓలు, వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ మందా రాణి సూచించారు. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు ఐటీడీఏ నెల్లూరు ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ రాణి ప్రాజెక్టు పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య మరియు కడప జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లతో 2024-25 విద్యా సంవత్సరం సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా ఐటీడీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచాలని మంచి వాతావరణంలో నిర్వహణ జరగాలని అందుకు సంబంధించిన సూచనలు, సలహాలను అందజేశారు. అలాగే పదో తరగతి పరీక్షలలో 500పైగా మార్కులు సాధించిన 15 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ మందా రాణి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రత్యేక ప్రణాళికతో 10వ తరగతి విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని గిరిజన సహాయ సంక్షేమ శాఖ అధికారులకు, గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులకు సూచించారు.

## ప్రైవేట్ పాఠశాలల వసతులపై ఆరా

**కోవూరు, జూన్11ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు కోవూరు మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలోని వసతులపై మంగళవారం మండల విద్యాశాఖ అధికారి రహీమ్ నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వేగూరు , ఇనమడుగు, తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న వసతులు, తదితర విషయాలపై ఆయన ఆరా తీశారు. ముఖ్యంగా విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఏయే వసతులు ఉన్నాయి.. విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలం, తదితర విషయాలపై ఆయన ప్రత్యేక పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, శ్రీహరి ఉన్నారు.

## విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల్ని రెగ్యులర్ చేయాలి




**కావలి రూరల్, జూన్ 11 ప్రభాతవార్త** విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు తెలిపారు. కావలి పట్టణంలోని యుఈఇయు కార్యాలయంలో మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కావలి డివిజన్ జనరల్ బాడీ సమావేశం నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.సమావేశంలో సూరిబాబు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్‌లను యధావిధిగా కొనసాగించాలని, మీటర్ రీడర్స్‌కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. బొజ్జ సుమన్ మాట్లాడుతూ కార్మికులందరికి ఒకే విధంగా వేతనాలు చెల్లించాలని, ఇచ్చిన అరియర్స్‌ను ఎస్‌పిడిసిఎల్‌లో అమలు చేయాలని తెలిపారు. అర్హులైన వాచ్‌మెన్లను షిఫ్ట్ ఆపరేటర్లుగా విధుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం కావలి ఎస్‌పియంలో పనిచేసే కార్మికులు యూ నియన్‌లో చేరారు. తదితనంతరం 17 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షు లుగా మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పిట్టి నాగార్జున, కోశాధికారిగా శ్రీనివాసులు, డిప్యూటీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రమేష్, శ్రీనివాసులు, రమణారెడ్డి, రసూల్, సహాయ కార్యదర్శులుగా హరి, జీవన్, ప్రభాకర్, రవీంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వెంకటేశ్వర్లు, ఏసోబు, రమణయ్యలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కమిటీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.

## ప్రమాణస్వీకారోత్సవానికి పాసులంటే తప్ప వెళ్లి ఇబ్బందులు పడొద్దు

**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** బుధవారం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవానికి పాసులు పొందిన వారు తప్ప మిగిలిన వారు వెళ్లి ఇబ్బందులకు గురికావద్దని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడారు. పాసులు లేకుండా ఎవరైనా వెళితే పార్కింగ్ సమస్యను ఎదుర్కొనే అవకాశం వుందన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రమాణస్వీకార మహోత్సవానికి సంబంధించి డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నందున వాటి ద్వారా వీక్షించవచ్చని డిఎస్పీ తెలిపారు.

## విశ్వోదయ ప్రాంగణంలో మొక్కలు నాటిన పూర్వ విద్యార్థులు



**కావలి, జూన్ 11 ప్రభాతవార్త** కావలి విశ్వో దయ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగ ణం లో మంగళ వారం పూర్వ విద్యార్థులు మొ క్కలు నాటారు. పూర్వ విద్యార్థి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీ త పల్లెబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొని వారిని అభినందించారు. 1976 నుండి 1985 వర కు చదివిన పూర్వ విద్యార్థులు మొక్కలు నా టడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. పాఠశా లను వదిలి 43 సంవత్సరాలైనా ఇంకా అనుబంధం కొన సాగించడం అభినందనీయ మన్నారు. మురళీకృష్ణ మాట్లాడుతూ తాము విబిహెచ్ఎస్-81 పేరుతో సంస్థను రిజిస్టర్ చేయించామని, పట్టణమంతటా మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రోశిరెడ్డి, సాయి, రియాజ్, మాలకొండలరావు, శివకుమార్‌రెడ్డి, రాజ శేఖర్, శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, జూన్11ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామభక్త బృందం వారిచే విష్ణుసహస్ర నామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం కోలాటం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ రామభక్త బృందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## బీసీజీ ఇంజక్షన్ పట్ల మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, జూన్11ప్రభాతవార్త :** జిల్లాలో 60 సంవత్సరాలు పైబడిన వారు బీసీజీ ఇంజక్షన్ వేసుకోవడం వలన వారిలో రోగ నిరోధక శక్తి మరింత పెరుగుతుందని, దీనిపై వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలని జిల్లా టీబీ , ఎయిడ్స్ క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ బీసీజీ వ్యాక్సినేషన్ వేసేందుకు 6,89,268 మందిని లక్ష్యంగా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 76,588 మందికి ఈ వాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 769 ఉపకేంద్రాల పరిధిలో ప్రతి గురువారం ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటితో పాటు గతంలో టీబీ సోకి ప్రస్తుతం నయం అయిన వారికి కూడా ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను వేయడం జరుగుతుందన్నారు. ఈ వాక్సినేషన్ వేయడం వలన వారిలో రోగ నిరోధక శక్తి మరింత పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. అయితే షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా ఈ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు మాత్రం ఈ బీసీజీ వ్యాక్సినేషన్ వేయడం జరగదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు వారి వారి పరిధిలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల్లో వారంలో ప్రతి గురువారం ఈ వ్యాక్సినేషన్ వేయడం జరుగు తుందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ సీహెచ్‌వో నరసమ్మ, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్‌కే ఇలియాజ్, ఉమామహేశ్వరి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు. ఉన్నారు.

## దత్తాత్రేయ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త - వైద్యం** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 72వ జన్మదిన సందర్భంగా మంగళవారం నగరంలోని సిఆర్పి డొంకలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో కేకును కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్ నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలలో ముఖ్య అతిధులుగా బిజెపి బిసి రాష్ట్ర నేత మిడతల రమేష్ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవారపు బాలాజీ, బిసి సంక్షేమ సంఘం జిల్లా నేతలు నీల్ల మల్లికార్జున యాదవ్, అవల శివరామకృష్ణ, కందల రవికుమార్ యాదవ్, బిజెపి ఓబిసి నేత పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిసి సమాజానికి ఎనలేని కృషి చేస్తున్న వ్యక్తి దత్తాత్రేయ అని దెబ్బతిన్న కార్యకర్తల జీవితాలు పార్టీలో ఆయనను నమ్ముకున్న అనుచరులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం మనసున్న మంచి మనిషి అని కొనియాడారు.

## మలేరియా మాసోత్సవం ర్యాలీ



**పొదలకూరు, జూన్ 11, ప్రభాతవార్త** మొహమదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరసింహారావు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ కిరణ్ రిషితా ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ దోమలు నిల్వ ఉండే ప్రదేశం అబేట్ ద్రావణం పిచికారి చేయించవలెనన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో మురికి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, ఫైలేరియా వంటి భయానిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ఇండ్లలో దోమతెరలు, కిటికీలకు మెస్సులు ఉపయోగించవలెనన్నారు. వీటిలో పగటిపూట కుట్టే దోమల ద్వారా వచ్చే వ్యాధులు చాలా భయంకరంగా ఉంటాయి. అందుకని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేగా పాటించాలన్నారు ఇవన్నీ పాటించినచో మనము దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి వచ్చే జబ్బులను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి




**అనుమసముద్రంపేట, జూన్11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో మంగళవారం విద్యుత్ షాక్‌తో యువకుడు మృతిచెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు ఏఎస్‌పేట తూర్పువీధికి చెందిన శంఖవరపు శ్రీనివాసులు-మంగమ్మల కుమారుడు శంఖవరపు అశోక్(20) డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం ఎండాకాలం సెలవులు ఉండడంతో ఇంటివద్ద ఖాళీగా ఉండకుండా చదువుల ఖర్చులకు పనికొస్తాయని భవన నిర్మాణ కూలీ పనులకు వెళుతూ ఆక్రమంలోనే మంగళవారం గ్రామంలోని తహసిల్దార్ కార్యాలయం రోడ్డు వద్ద ఓ భవన నిర్మాణం పనుల్లో కూలీగా పనిచేసైఉ్త సెంట్రింగ్‌కొరకు ఐరన్ కమ్ములు ఇంటి పైకి మోస్తూ ఉండగా మోసే క్రమంలో ఆకమ్మీలు పక్కన ఉన్న లెవెన్ కెవి హెడ్ లైన్ వైరులకు తగలడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అందించనున్నట్లు పోలీసులు తెలిపారు. డిగ్రీ చదువుతున్న కొడుకు మరికొద్దిరోజుల్లో ప్రయోజ కుడవుతాడని కలలుగన్న ఆ తల్లిదండ్రులు అశోక్ మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీ రుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆషావర్కర్లకు అవగాహన



**సీతారామపురం జూన్ 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురంలో ప్రభుత్వ వైద్యశాలలో ఆషావర్కర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో డాక్టర్ ఎ.స్వప్న మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభం అయినందువల్ల డయోరియా,ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలసిందిగా సూచించారు.ముఖ్యమంగా 5 సంవత్సరాల పిల్లలలో ఈ వ్యాధి నిర్ధారించుటకు ఆశావర్కర్లు అందరు ఒఆర్ఎస్ ప్యాకిట్లు,జింకు ట్యాబెలెట్లు స్టాకు పెట్టుకోవాలని చెప్పారు. మలేరియా వ్యాప్తి చెందకుండా నిలువ నీటిలో దోమలు వృద్ధి చెందకుండా ప్రతి ఫ్రైడే డ్రైడే పాటించాలని వివరించారు.ప్రతి గురువారం జరిగే అడల్ట్ డిసిజి వ్యాక్సినేషన్ కి అందర్ని మోటివేషన్ చేసి ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. 2025 సంవత్సరం నాటికి మన లక్ష్యం టిబిలేని సమాజం నిర్మించాలని మరియు 104 తల్లిబిడ్డల ఎక్స్‌ప్రెస్‌ను హైరిస్క్ గర్భవతులను,బర్త్‌ప్లానింగ్‌కు,సేఫ్ డెలివిరిలకు వాడుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎం.భవ్యశ్రీ, మజిద్,కృష్ణమ్మ,రియాజ్,హెల్త్ అసిస్టెంట్‌లు,ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అల్పాహారం పంపిణి



**బుచ్చి జూన్ 11 ప్రభాతవార్త** మం డలంలోని రేబాల గ్రామంలో ఆషాదీప్ అనాధశ్రమంలో క్రీమ్ స్వ చ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు తడిసిన ఇజ్రాయిల్ వృద్ధులకు అల్పాహారం పంపీణి చేశారు. ఈ సందర్భంగా తడిసిన ఇజ్రాయేలు ఆయన సతీమణి మేరి విజయకుమారి 31 వ వివాహామహోత్సవం సందర్భంగా వృద్ధులకు ప్రేమతో అల్పాహారం పంపీణి చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ పేదలకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత 20 సంవత్సరాల నుండి ఈకార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమం చేయడంలో తనకు ఎంతో సంతృప్తి ఉందని అన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలి




**కోవూరు, జూన్11ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన పెంచేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని డీఎంవో ఈ. హుసేనమ్మ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఈ సీజన్‌లో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, వాటిని అరికట్టడం వలన మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల నుంచి ప్రజలను కాపాడే బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం ఇనమడుగు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ దయాకర్, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## గీతాంజలి అధ్యాపకులు పుస్తక ప్రచురణ



**కోవూరు, జూన్11ప్రభాతవార్త :** గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశా లలో మంగళవారం సీఎస్ఈ విభాగంలోని అధ్యాపకులు ఇంట్రొడక్షన్ -2 ఐఓటీ అండ్ ఇట్స్ అప్లికేషన్ అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల కార్యదర్శి ఎన్. సుధా కర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎస్ఈ విభాగం అధ్యాపకులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇటువంటి పుస్తకాలను ప్రచురించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ పుసనతక ప్రచురణ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పి. శ్రీని వాసులురెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఆర్. రజని, డాక్టర్ వి. గాయత్రి, డాక్టర్ పి. బాబు, డాక్టర్ సింధూరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావులు.. అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.

## నారాయణను సన్మానించిన న్యూలిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్



కోవూరు, జూన్11ప్రభాతవార్త : నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన డాక్టర్ పొంగూరు నారాయణను మంగళవారం ఆయన కార్యాలయంలో ఆప్సా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, న్యూలి టిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ వై. నందకిషోర్ కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి నారాయణతో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పలు విషయాలను ప్రత్యేకంగా చర్చించారు.

## పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి అభినందన



**కోవూరు, జూన్11ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయానికి నిరంతరం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి , టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలను మంగళవారం టీడీపీ మైనార్టీ సెల్ నేత సాధిక్ మిత్ర మండలి ఆధ్వర్యంలో శాలువా, బొకేతో వారిరువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాధిక్ మిత్రమండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిగా చంద్రబాబు గద్దెనెక్కడంతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు



కావలి, జూన్ 11 ప్రభాతవార్త చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడంతో రాష్ట్రం అభివృద్ధి పథం వైపు పరుగులు తీస్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. విజయవాడలో మంగళవారం జరిగిన ఎన్డీఏ శాసన సభ పక్ష సమావేశంలో కావ్య పాల్గొన్నారు. ఎన్డీఏ శాసనసభ పక్ష నేతగా నారా చంద్రబాబునాయుడుని అచ్చెన్నాయుడు ప్రతిపాదించగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బలపర్చారని తెలిపారు. ఎమ్మె ల్యేలంతా ఒకేతాటిపై నిలబడి ఎన్డీఏ శాసనసభ పక్ష నేతగా చంద్రబాబును ఎంపిక చేయడం పట్ల కావ్య హర్షం వ్యక్తం చేశారు.

## బాణాసంచా గోడౌన్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతి




**బిట్రగుంట, జూన్ 11 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి చెరువు సమీపంలో వున్న బాణాసంచా గోడౌన్‌లో సోమవారం రాత్రి అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పీట్ల సురేష్‌రేణ (13) అనే బాలుడు మృతి చెందాడు. కోవూరుపల్లి చెరువు ప్రాంతంలో బాణాసంచా గోడౌన్‌లో విద్యుత్ షాట్‌సర్క్యూట్ వల్ల ఘోర ప్రమాదం జరిగిన సంగతి విధితమే. గోడౌన్‌లో విద్యుత్ షాట్‌సర్క్యూట్‌లో మంటలు చెలరేగిన సమయంలో పీట్ల సురేష్‌రేణ, గోడౌన్ యజమాని మాదినేని సుమంత్, ఆయన తండ్రి మాదినేని నాగేశ్వరరావులు వున్నారు. దీంతో మాదినేని నాగేశ్వరరావు, ఆయన కుమారుడు మాదినేని సుమంత్, పీట్ల సురేష్‌రేణలను రక్షించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో సురేష్‌రేణ తీవ్రంగా గాయపడ్డాడు. నాగేశ్వరరావు, సుమంత్‌లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సురేష్‌రేణ తీవ్రంగా గాయపడి వుండటంతో పరిస్థితి విషమించడంతో కావలి నుండి నెల్లూరులో తరలించగా అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన జరగగానే బిట్రగుంట ఎస్ఐ భోజ్యా కావలి రూరల్ సిఐ నాగభూషణంకు సమాచారం అందించడంతో జిల్లా అగ్నిమాపక అధికారితో పాటు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు.గోడౌన్‌లో మంటలతో పాటు దట్టమైన పొగలు, భీకర శబ్దాలు రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయకంపితులయ్యారు. సంఘటన స్థలానికి కావలి డిఎస్పీ వెంకట రమణ, పలు శాఖల అధికారులు వచ్చి విచారణ చేపట్టి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.పీట్ల సురేష్‌రేణ మృతదేహానికి శవపరీక్ష కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాలలో సమగ్రంగా విచారణ జరపనున్నట్లు రూరల్ సిఐ నాగభూషణం తెలిపారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానము
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు
శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు
శాసనసభ్యులు, కోవూరు నియోజకవర్గం
శ్రీ కాకర్ల సురేష్ గారు
శాసనసభ్యులు, ఉదయగిరి నియోజకవర్గం
శ్రీ పొంగూరు నారాయణ గారు
శాసనసభ్యులు, నెల్లూరు సిటీ
శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు
శాసనసభ్యులు, ఆత్మకూరు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు
శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు
శాసనసభ్యులు, కోవూరు
శ్రీ పొంగూరు నారాయణ గారు
శాసనసభ్యులు, నెల్లూరు సిటీ
శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు
శాసనసభ్యులు, ఆత్మకూరు
శ్రీ కాకర్ల సురేష్ గారు
శాసనసభ్యులు, ఉదయగిరి
ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మరియు
ఘన విజయం సాధించిన సందర్భంగా
మా హార్థిక శుభాకాంక్షలు...
జూపల్లి రాజారావు
మాజీసొసైటీ చైర్మన్, వింజమూరు.